బీఆర్ఎస్ ప్రచార హోరు

- ఇంటింటికీ తిరిగి క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

యాదగిరిగుట్ట : రాళ్లజనగాంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి : దత్తాయిపల్లిలో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట, మే 7 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాళ్లజనగాం, పెద్దకందుకూరులో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, రైతుబంధు సమితి డైరెక్టర్ కార్యదర్శి మిట్ట వెంకటయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కసాపు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సంధ్యాసుధాకర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బొందుగులలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో ఎండీ అబీద్, గోపగాని యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దత్తాయిపల్లిలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వీరారెడ్డిపల్లిలో సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, తిరుమలాపురంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, చోక్లాతండాలో మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, మల్కాపురంలో భూక్యా రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతీరాం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి : ఎంపీపీ

బీబీనగర్ : అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని నెమరగోముల, మీదితండా, రాయరావుపేట, జమీలాపేట, జియాపల్లి, మహదేవ్‌పూర్, కొండమడుగు, జైనపల్లి, గూడూరులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకరలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొక్క జైపాల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, చెంగలి కిషన్‌రావు, సంకూరి నాగరాజు, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిమట్ల వంశి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 30,31,35 బూత్‌లలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశ్ గౌడ్, నాయకులు వరగంటి మహేందర్‌గౌడ్, గోశిక భాస్కర్, సుర్వి బాలరాజుగౌడ్, తాడూరి వెంకటేశ్, ఖదీర్, శ్రీను, శ్రీశైలం పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, తెలంగాణ భిక్షం, ఎడ్ల సత్తయ్య, అంజమ్మ, జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేశ్, బాకారం నాగరాజు, బొమ్మగోని రమేశ్, ఉప్పల ఆంజేయులు, ఉప్పరగోని చిరంజీవి, ఉషా, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు : అశోక్‌రెడ్డి

మోత్కూరు : కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని మోత్కూరు ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలడుగులో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, నాయకులు అనిల్, సోంమల్లు, శైలజ, చంద్రయ్య, అంజయ్య, విష్ణు, వీరయ్య, మత్స్యగిరి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, జానమ్మ, జ్యోతి, రమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : పాండు

భువనగిరి కలెక్టరేట్ : క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు కోరారు. మండలంలోని తాజ్‌పూర్, అనంతారం, జమ్మపురం, వడాయిగూడెంలో కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బీరు మల్లయ్య, కొల్పుల అమరేందర్, నల్లమాస్ రమేశ్‌గౌడ్, చందుపట్ల రాజేశ్వర్‌రావు, బాల్గురి మధుసూదన్‌రెడ్డి, ఓంప్రకాశ్‌గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, మల్లికార్జున్, సురేశ్, వెంకటేశ్, మధు, రమేశ్, వీరేశ్, లక్ష్మీనారాయణగౌడ్, కొండల్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొగుళ్ల శ్రీనివాస్, మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల, గ్రామశాఖ అధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్రాసత్తిరెడ్డి, ఆంజనేయులు, సురేశ్, వెంకటేశం, చంద్రయ్య, స్వామి, ఎల్లయ్య, మత్స్యగిరి, సత్తిరెడ్డి, కవిత, మంజుల పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాల నగరంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, రాస వెంకటేశం, మంటి లింగస్వామి, గర్దాసు కరుణాకర్, పగడాల వెంకటేశ్, నల్ల చంద్రయ్య, గొల్లపల్లి యాదయ్య, ప్రవీణ్, బాలయ్య, శ్రీకాంత్, విష్ణు, మహేశ్, సాయిలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలం, పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ నమూనా బ్యాలెట్ చూపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశం, కౌన్సిలర్లు దేవరాయకుమార్, గుండు మధు, నాయకులు గునిగంటి మల్లేశంగౌడ్, వంగూరి పెంటయ్య, మక్తాల పోచయ్య, చేరాల నరసింహ, గుండు ప్రవీణ్, పగిడిమర్రి రాజు, గుండు రాజమణి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : క్యామ మల్లేశ్ గెలుపు కోసం కూరెళ్లలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎరుకల స్వామిగౌడ్, గడ్డం అశోక్, నాయకులు నర్సింహ, యాదగిరిరెడ్డి, మణికుమార్, సురేశ్ పాల్గొన్నారు.


బీబీనగర్ : చిన్నపలుగుతండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, బొక్క జైపాల్‌రెడ్డి

రాజాపేట : బొందుగులలో ఓటు అడుగుతున్న ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు

సంస్థాన్‌నారాయణపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, నాయకులు

వలిగొండ : గోపరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామన్నపేట : ఇంద్రపాలనగరంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

భూదాన్‌పోచంపల్లి :13వ వార్డులో నమూనా బ్యాలెట్ చూపి ఓటు అడుగుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్, నాయకులు

ఆత్మకూరు(ఎం) కూరెళ్లలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, బీఆర్ఎస్ నాయకులు

యాదగిరీశుడికి సుప్రభాత సేవ

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మే 7 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి సుప్రభాత సేవ వైభవంగా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. అనంతరం స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరు కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. స్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.19,69,278 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఓటు వేయడం ప్రాథమిక బాధ్యత

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

ఓటరు చైతన్య కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 7 : ఓటు వేయడం ప్రాథకమిక బాధ్యత అని, మే 13న ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటరు చైతన్య కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, వివిధ విభాగాల నోడల్ అధికారులు, యాక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి శివలింగం, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

లబ్ధిదారుడికి ఎల్ఓసీ అందజేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మే 7 : మండలంలోని ఇంద్రియాలకు చెందిన జింక గోపాల్‌కు వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 3.50 లక్షల ఎల్ఓసీని భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంగళవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పానగంటి లింగస్వామి, బద్దం రాజేశ్వర్‌గౌడ్, మొగిలిపాక లింగస్వామి, గగులోతు శ్రీహరినాయక్, జింక అనిల్, జింక వెంకటేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గళంతోనే సమస్యల పరిష్కారం

- చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి


చిన్నకొండూరు గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతున్న చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, మే 7 : పార్లమెంట్‌లో బీఆర్ఎస్ సభ్యుల గళంతోనే తెలంగాణ సమస్యలు పరిష్కారమవుతాయని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నకొండూరు, దామెర, పెద్దకొండూరు, మందళ్లగూడెంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు క్యామ మల్లేశ్ విజయంతో బుద్ధి చెప్పాలన్నారు. ఆయా సమావేశాల్లో మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

చౌటుప్పల్ రూరల్ : అంకిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి

చౌటుప్పల్ రూరల్, మే 7 : మండలంలోని అంకిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ విజయం ఖాయమని అన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని సూచించారు.

కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా కార్మిక శాఖ అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ సుర్వి మల్లేశం, శ్రీధర్‌రెడ్డి, భీమగాని మల్లేశ్, పర్నె నర్సిరెడ్డి, సుర్వి విజయ్‌కుమార్, బొమ్మగాని స్వామి, ముద్దం నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో ఈదురుగాలతో కూడిన వర్షం

- బొమ్మలరామారం మండలంలో 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం

రాజాపేట : కొనుగోలు కేంద్రంలోని ధాన్యంపై టార్పాలిన్లు కప్పుతున్న రైతులు

భువనగిరి కలెక్టరేట్, మే 7 : వేసవి దృష్ట్యా తీవ్ర ఎండలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంగళవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షం ఉపశమనం కల్పించింది. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బొమ్మలరామారం మండలంలో అత్యధికంగా 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. భువనగిరిలో 61, రామన్నపేట 31.8, చౌటుప్పల్ 31.8, బీబీనగర్ 28.3, వలిగొండ 27.3, ఆలేరు 23.3, మోటకొండూరు 21.5, భూదాన్‌పోచంపల్లి 21, గుండాలలో 17.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రంలో ధాన్యం చుట్టూ చేరిన నీటిని జేసీబీ సాయంతో తొలగిస్తున్న కౌన్సిలర్ జ్యోతి, రైతులు

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పట్టణ కేంద్రంలోని రోడ్లపై నీరు నిలిచింది. వర్షంతో 3వ వార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం చుట్టూ నీరు చేరడంతో స్థానిక కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి, రైతులు జేసీబీ సాయంతో తొలగించారు.

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలో భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. వాన కురిసినంత సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పట్టణంలోని రహదారులు వాగులను తలిపించాయి.

రాజాపేట : మండల కేంద్రం సమీపంలోని కొనుగోలు కేంద్రంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్టలో వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు గంటపాటు కురిసిన వర్షంతో పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. కొండపైన ఆలయ అధికారుల వాహనాలపై చలువ పందిళ్లు కూలి వాహనాలు ధ్వంసమయ్యాయి. లక్ష్మీనరసింహస్వామి ఆలయంపై మెరుపులు కనువిందు చేశాయి. విమాన గోపురం పైన సుదర్శన మహాచక్రానికి ఆనుకొని వచ్చిన తీగ లాంటి మెరుపు కనువిందు చేసింది.

ఆత్మకూరు(ఎం) : మండల వ్యాప్తంగా మంగళవారం ఈదురుగాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట క్షేత్రంపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు గాలిదుమారానికి కూలడంతో ధ్వంసమైన బైక్‌లను తొలగిస్తున్న ఆలయ ఉద్యోగులు

ఓటు వినియోగంపై అవగాహన

ఆలేరు మండల సమైక్య కార్యాలయంలో ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం మీనా

ఆలేరు రూరల్, మే 7 : మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఓటు వినియోగం పై ఏపీఎం మీనా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో మంగళవారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. మహిళా సమైక్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం యాదగిరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. సీసీలు గడిపె బాలనర్సయ్య, పరశురాములు, అకౌంట్ ఆఫీసర్ లక్ష్మి, షాహిన్, వీఓఏలు, మహిళలు పాల్గొన్నారు.

వెల్వర్తిలో పోలీస్ కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వలిగొండ, మే 7 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని వెల్వర్తిలో స్పెషల్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.